


# నవభూమి హైదరాబాద్

30 ఆగస్టు,2025 శనివారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


# తెలంగాణ క్రీడా కార్యక్రమాలు దేశానికి ఆదర్శం

- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం
- స్వర్గీయ ధ్యాన్ చంద్‌కు ఘనమైన నివాళి
- ధ్యాన్ చంద్ జీవితం క్రీడా రంగానికి స్ఫూర్తి
- క్రీడా దినోత్సవం సందర్భంగా పలువురికి నగదు పురస్కారాలు

9





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29 :** భారత క్రీడలకు చిరస్థాయిగా ప్రేరణ నిచ్చిన మహానుభావుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడా సమాజం ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో జరిగినజాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో వరుసగా మూడు ఒలంపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ధ్యాన్ చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి క్రీడాకారుడు ఒలంపిక్స్ మెడల్స్‌లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహాన్ని అందుకొని తెలంగాణలో ఒలంపిక్స్ క్రీడలు నిర్వహించడమే కాదు ఒలంపిక్స్ పతాకలు సాధించడంలో కూడా తెలంగాణ క్రీడాకారులు ముందుండాలని మంత్రి అన్నారు. నూతన క్రీడా విధానం ఇస్తున్న ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆయన కోరారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు, అత్యంత ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని చాటుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. ఒక ఏడాది కాలంలోనే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా విధానం ప్రకటించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ను క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు. మరిన్ని క్రీడా కార్యక్రమాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడాల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే వినూత్నమైన విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, హైదరాబాద్ నగరంలోనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.

**నగదు పురస్కారాలు అందజేత**

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పత కాలు సాధించిన క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సన్మానం చేశారు. 41 మంది క్రీడాకారులకు ఒక కోటి 29 లక్షల వరకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు వరల్డ్ ఆర్చరీ అండర్- 21 బంగారు పతకం సాధించిన చికితా తానిపర్తి కి ఐదు లక్షల నగదు పురస్కారాన్ని, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని శృతికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని షూటింగ్ క్రీడాకారిని ఇషా సింగ్ కు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని తుడి శ్రీ చందనకు 5 లక్షల నగదు పురస్కారాన్ని ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కు 5 లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని,

జూలై 20 25 సౌత్ కొరియా జీ చైన్ లో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ సీనియర్ ఛాంపియన్ షిప్ లో పత కాలు సాధించిన తేజేష్, కాంతి శ్రీ, శ్రియా మురళి,ఎండూరు ఆకాంక్ష, చలంచర్ల జోహిత్, జియా జయేష్ పటేల్, రక్షిత్ మురళి ఎండూరు సంచిత చౌదరి, ప్రతీక్ లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. జూనియర్ ఓల్డ్ కెన్యాలో జరిగిన జూనియర్ వరల్డ్ రోల్ బాల్ పోటీలో నెగ్గిన ఎం శ్రీశాంకు 5 లక్షల రూపాయలు రూరల్ స్కేటింగ్ లో మాకన్ సౌరవ్ సింగ్, ఆర్ కావ్య శ్రీలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను మోక్షిత్ రామ్ రెడ్డికి 2 లక్ష రూపాయల నగదు, పురస్కారాన్ని, ఉమెన్స్ సాఫ్ట్ బాల్ ఆసియా కప్ లో పాల్గొన్న ప్రవల్లికకు రెండు లక్షల రూపాయలు, రోలర్ స్కేటింగ్ క్రీడాకారిని నయన శ్రీ కి 75 వేల పురస్కారం షూటింగ్ క్రీడాకారుడు లీలా ప్రసాద్ రాజుకు 75 వేల రూపాయల నగదు పురస్కారం షూటింగ్ క్రీడాకారిని కర్ణికకు 50 వేల నగదు పురస్కారం చెస్ క్రీడాకారులు శివంశికకు 50 వేల నగదు పురస్కారం, అంద చెస్ క్రీడాకారుడు ఆకాశకు 75 వేల నగదు పురస్కారం అందజేశారు. పారా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు ఈ జాతీయ క్రీడల్లో పారా క్రీడాకారులకు కూడా పెద్ద ఎత్తున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పారా టైక్వాండో క్రీడాకారుడు గౌతమ్ యాదవ్ కు 5 లక్షల నగదు పురస్కారాన్ని పారాత్రోబాల్ క్రీడాకారిని భాగ్యకు రెండు లక్షల నగదు పురస్కారాన్ని

పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి విజయ దీపికకు 75 వేల నగదు పురస్కారాన్ని, పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని కి 50 వేల నగదు పురస్కారాన్ని, పారా టైక్వాండో క్రీడాకారుడు కే శివకు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణి లోకేశ్వరికి మూడు లక్షల నగదు పురస్కారాన్ని పారా టైక్వాండో క్రీడాకారిణి కృష్ణవేణికి 3 లక్షల నగదు పురస్కారాన్ని, టైక్వాండో క్రీడాకారుడు ఎం లింగప్పకు 25 వేల నగదు పురస్కారాన్ని, పారా కరాటే క్రీడాకారుడు సాయి ప్రభాత్ కు 75 వేల నగదు పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు

**గురు వందనం ప్రారంభం**

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచులకు ఆపదలో ఆపన్న హస్తం అందించాలన్న ఉద్దేశంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన గురు వందనం బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల వివిధ పథకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దిన పలువురు కోచులను ఈ సందర్భంగా సన్మానించారు. పి రామకృష్ణ కయా కింగ్ కానోయింగ్ కోచ్,ఎం ప్రవీణ్ కుమార్ పవర్ లిఫ్టింగ్ కోచ్ నితేష్వరి దేవి కోచ్, రవికుమార్ హ్యాండ్ బాల్ కోచ్,ఖదీర్ రోలర్ ఐస్ కేటింగ్ కోచ్, ఎం శ్రీనివాస్ అథ్లెటిక్ కోచ్, స్కేటింగ్ కోచ్ అర్జున అవార్డు గ్రహీత అనుప్ కుమార్ యామ లను ఈ సందర్భంగా సన్మానించారు.

# ప్రజల్ని కాపాడండి

- ప్రభుత్వం వారిని గాలికి వదిలేసి బురద రాజకీయాలకు చేస్తుంది
- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

9



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29: (నవ భూమి ప్రతినిధి)** భారీ వర్షాలతో తెలంగాణ రాష్ట్రప్రజలు అతలాకుతలమై అవస్థలు పడు తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బురద రాజకీయాలు చేయడాన్ని అసెంబ్లీ మీడియా పాయింట్ సాక్షిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత వారం రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలమై కొట్టుమిట్టాడుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం వారిని గాలికి వదిలేసి బురద రాజకీయాలకు తెర లేపుతా ఉంది. ప్రజలను ఆదుకోవాల్సిన సమయంలో బురద రాజకీయాలు చేయడానికి మా అధినేత కేసీఆర్. పైన, మా నాయకుల పైన బురదజల్లెందుకు, వారిని అప్రతిష్టపాలు చేసేందుకు అసెంబ్లీని వేదికగా వాడుకుంటుంది ఈ ప్రభుత్వం. చాలామంది ప్రాణాలు కోల్పోయారు, ఆస్తి నష్టం జరిగింది, పాడి, పంటలు కొట్టుకుపోయినయ్. ప్రజలు ఇబ్బందులు పడతా ఉన్నారు. వారికి అండగా ఉండి భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారిని గాలికి వదిలేసింది. అతి భారీ వర్షాలు వస్తున్నాయని తెలిసినా ప్రభుత్వం జాగ్రత్తగా లేదు. ముందస్తు చర్యలు తీసుకోలేదు. ఆపత్కర సమయంలో ప్రజలకు భరోసా కల్పించకపోగా ప్రజలను విస్మరిస్తూ ప్రభుత్వం గాలి రాజకీయాలు చేస్తుంది. రాజకీయాలు చేయాలి కానీ ప్రజలు ఆపదలో ఉంటే ఈ ప్రభుత్వం అసెంబ్లీ పెట్టి ఏమి సాధించాలనే చూస్తున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని నేను ప్రశ్నిస్తా ఉన్నాను. ఈరోజు ప్రజలు మమ్మల్ని హెలికాప్టర్ ద్వారా కాపాడాలంటూ ఆర్తనాదాలు పెడుతుంటే ఈ ముఖ్యమంత్రి మాత్రం బీహార్ ఎన్నికలకు వెళ్లేందుకు రాహుల్ గాంధీకి ప్రభుత్వ హెలికాప్టర్ పంపిస్తాడు కానీ ప్రజలను ఆదుకునేందుకు ప్రయత్నాలు చేయలేదు. ఇక్కడ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, అనుభవాలేమి కనబడుతోంది. ప్రజలు ముఖ్యం కాదు, అధిష్టానమే ముఖ్యం అనే వైఖరి స్పష్టంగా కనపడతా ఉంది. ఆయన జీపులో ఉంటే చాలు అని దురాలోచన కనబడతా ఉంది. వర్షాలపై సమీక్షించడం మానేసి 2038లో జరిగే ఒలంపిక్స్ నిర్వహణపై, మూసి సుందరీకరణ పై సమీక్ష చేస్తాడు. కానీ వర్షాలతో బాధపడుతున్న ప్రజల అవస్థలు, నష్టపరిహారంపై సమీక్షించడు. ప్రత్యేక బృందాలను, ప్రత్యేక అధికారిని నియమించి ప్రజలను ఆదుకుందామని ఆలోచన ముఖ్యమంత్రికి లేనేలేదు. ఏరియల్ సర్వే చేసింద్రు. ప్రజలను ఆదుకుంటాడేమో, నష్టపరిహారం ప్రకటిస్తాడేమో, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలుస్తారేమో వారికి భరోసానిస్తారేమో అని అనుకున్నాం. కానీ గాలిలో గాలి పర్యటనచేసిదానిని కూడా రాజకీయంగా వాడుకున్నారు వరదలు వచ్చి ప్రజలు కొట్టుకపోతా ఉంటే ఈ ముఖ్యమంత్రి వరదలకు హారతి పడతా ఉన్నాడు. ఇదెక్కడి ప్రభుత్వము, ఇదెక్కడి ముఖ్యమంత్రి, చరిత్రలో ఎక్కడా, ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి శైలి కనపడతా ఉంది. నిన్న కూడా ప్రజలకు భరోసా కల్పించాల్సింది పోయి అక్కడ కూడా మా నాయకులు కేసీఆర్ పైన, హరీష్ రావు పైన, కేటీఆర్ పైన బురదజల్లే ప్రయత్నాలే చేస్తా ఉన్నారు. ఓయూ కు వెళ్లి అక్కడ ఏమి చేస్తారో, చెప్పారు. అక్కడ కూడా ఇవే బురద రాజకీయాలు చేస్తారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, ప్రజలకు నష్టం కలుగుతా ఉంటే ఇవేవీ పట్టవా. దీనిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా ఉన్నాం. అసెంబ్లీ ఈరోజు కాకపోతే రేపు పెట్టుకోండి. చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం, రెడీగా ఉన్నాను. ఇలాంటి సమాధానానికైనా సరే, ఎలాంటి ప్రశ్నకైనా సరే మేము సంసిద్ధంగా ఉన్నాం. కానీ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవాల్సింది పోయి బురద రాజకీయాలు చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వంమానుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం. గతంలో ఇదే అసెంబ్లీ వేదికగా నాపైన ఎన్నో ఎంక్వయిరీలు వేసినారు, కమిషన్లు వేసినారు. విద్యుత్ కొనుగోళ్ల పైన, పవర్ ప్రాజెక్టుల పైన ప్రభుత్వం చర్చ పెడితే మా సమాధానాలకు ప్రభుత్వం తోకముడిచింది. ఫార్ములా ఈ పైన మాపై తప్పుడు కేసులు పెడితే చర్చకు రెడీ అంటే భయపడి ముఖం చాటేసి పారిపోయింది ఈ ప్రభుత్వం. సరైన సమాధానం చెప్పే సమయంలో మైక్ కట్ చేస్తది ఈ ప్రభుత్వం. కాళేశ్వరంపై ప్రజలకు స్పష్టత ఉన్నది.

# బైక్‌ల దొంగను పట్టుకున్న చందానగర్ పోలీసులు

## - పాత నేరస్తుడు అబ్దుల్ నయీమ్ అరెస్ట్

## -2 బైక్‌లు, ఒక ట్రాలీ ఆటో స్వాధీనం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 29:** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. దొంగ వద్ద నుండి రెండు బైకులు, ఒక ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణ గుట్టకు చెందిన పాత నేరస్థుడు షేక్ అబ్దుల్ నయీమ్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డాడు. సీసీటీవీ కెమెరాలు, ఆధారాల సహాయంతో చందానగర్ క్రైమ్ విభాగం సిబ్బంది దొంగను పట్టుకున్నారు. దొంగ చోరీ చేసిన ఫ్యాషన్ ప్రో, హీరో గ్లామర్ బైకులు, ఒక ట్రాలీ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో శంషాబాద్, చాంద్రాయణ గుట్ట, శాలిబండ, షాహినాయత్ గంజ్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలుమార్లు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పాత నేరస్తుడు అబ్దుల్ నయీంను అరెస్టు చేసి శుక్రవారం రిమాండుకు తరలించారు. ఈ కేసులను ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన డిఎస్ఐ ఎం.నరసింహారెడ్డి, కానిస్టేబుల్ బుచ్చిరెడ్డి, ప్రభాకర్, విఠలయ్యలను మియాపూర్ ఏసిపి సిహెచ్.వై.శ్రీనివాస్ కుమార్, చందానగర్ డిఐ భాస్కర్ అభినందించారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన డాక్టర్ ఏఎస్ రావు నగర్ ధార్మిక సంఘం నాయకులు



**ఉప్పల్ -నవభూమి:** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ ధార్మిక సంఘం నేతలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 2వ తేదీన హనుమాన్ దేవాలయంలో జరగబోయే సామూహిక కోటి దీపోత్సవ పూజలకు ముఖ్య అతిథిగా రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి,మురళి పంతులు,కృష్ణమూర్తి,నర్సింగ్ రావు,చంద్రకుమార్,మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29 :** గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి తో కలిసిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులు మిలాదున్నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి సెప్టెంబర్ 14 న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు



# వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- శేరిలింగంపల్లిలో రూ.79.58 కోట్లతో నాలాల విస్తరణ
- పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 29:** వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ లో రూ.18.92 కోట్ల అంచనా వ్యయంతో మియాపూర్ పటేల్ చెరువు అలుగు నుండి గంగారం పెద్ద చెరువు వరకు నాలా విస్తరణ పనులను చేపట్టారు. ఇందులో భాగంగా నిర్మిస్తున్న నాలా విస్తరణ నిర్మాణం పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎస్ఎన్డీపీ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎస్ఎన్డీపీ ఫేస్-2లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 79 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో నాలల విస్తరణ పనులు చేపట్టడంతో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాలల విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, గుర్రపు రవీందర్ రావు, మోహన్ ముదిరాజ్, అక్బర్ ఖాన్, డి.ఎల్లమయ్య, వెంకటేష్, సాజిద్, నరేందర్ బల్లా, చంద్రిక ప్రసాద్, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచలో రాణించేందుకు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

- శ్రీ దత్త విద్యాసంస్థల చైర్మన్ జీ పాండురంగారెడ్డి
- శ్రీ దత్తలో ఘనంగా బీటెక్ విద్యార్థుల ఓరియంటేషన్ డే








**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29 (నవభూమి ప్రతినిధి):** పోటీ ప్రపంచంలో రాణించడానికి విద్యతో పాటు కావలసిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ జీ పాండురంగారెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దత్త విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యాసంస్థల చైర్మన్ జి పాండురంగా రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణకు పునాదిగా నాణ్యమైన విద్యను అందించడమే సంస్థ దార్శనికత అని చెప్పారు. వ్యక్తిగత వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి, పోటీ ప్రపంచలో రాణించేందుకు అవసరమయ్యే మెలకువలు తదితర అంశాలపైన విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ జిఎన్‌వి విభవ్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఇంజనీరింగ్ వృత్తిపరమైన ప్రపంచంలోకి అడుగుపెట్టినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కొత్త దశ విద్య వారి జీవితాలకు మార్గనిర్దేశం చేస్తుందని అన్నారు. చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జి. దేవేంద్ర విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మానవీయ విలువలతో కూడిన విద్యను అందించడం, సమాజానికి అర్థవంతంగా దోహదపడే సమర్థ ఇంజనీర్లుగా విద్యార్థులను సిద్ధం చేయడం శ్రీ దత్తా సంస్థల అంతిమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సంతోష్ కుమార్ పాత్ర, డాక్టర్ వర్ల భాను ప్రకాష్ రెడ్డి, డీన్ అకడమిక్స్, డాక్టర్ ఎస్. వెంకట అచ్యుతరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సెంథిల్ కుమార్, డాక్టర్ ఇ. మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటింటికీ మొక్కల పంపిణి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** 100 రోజుల ప్రోగ్రాం లో భాగంగా మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించినారు, దోమలు నిల్వ ఉన్న ప్రాంతాలను , దోమలు గుడ్లు పెట్టే ప్రాంతాలను యాంటీ లార్వా మలేరియా ను స్ప్రే చేయాలి, ఆయిల్ బాల్స్ వేయాలి, కూలర్స్, పూల కుండీలు , పాత టైర్లలు, కొబ్బరి బోండాలలో నీళ్లు నిలువ ఉండకుండా చూడాలి అని అందరికీ వివరించారు, అదేవిధంగా వనమహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి హోం స్టేట్ మొక్కలను పంపిణీ చేశారు., ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు





## చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి : కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులు పర్యవేక్షించిన చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను సుమారు17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరిగిందని బీరప్ప గడ్డ మరియు కాలనీలలో నుండి వచ్చే వర్షపు నీరు ఇరిగేషన్ నాలాలో వెళ్ళుటకు శాశ్వత పరిష్కార దిశగా ఈ కల్వర్టు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు నెలరోజుల నుంచి ఈ కల్వర్టు పనులు జరుగుతున్నాయని వర్షం భావం వల్ల తరచుగా వర్షం పడడం కొంచెం ఆలస్యమైనందున ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తూ పది రోజుల క్యూరింగ్ లో భాగంగా వారం రోజుల వరకు క్యూరింగ్ చేపట్టి టూవీలర్లకు కల్వర్టు ఓపెన్ చేసి వెసులుబాటు కల్పించమని తదుపరి మూడు రోజుల తర్వాత మొత్తం కల్వర్టుని ఓపెన్ చేయాల్సిందిగా ఏఈ రాధికా కు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు, కాలనీ సభ్యులు మొదలగురు పాల్గొన్నారు

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ న్యూ శ్రీనవాస కాలనీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో న్యూ శ్రీనివాస కాలనీ సభ్యులు మహేష్ యాదవ్, ప్రకాష్, వెంకన్న, వెంకటేశ్వర, వెంకటరామరాజు, రామ్ మోహన్ రావు, మధు, రామకృష్ణారెడ్డి, కరీం, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్లో వినాయక మండపాలను దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయి నేత తదితర నాయకులు



# జెవెల్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

- మట్టి వినాయకుడి ప్రతిమ ప్రతిష్ఠాపన
- ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 29:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మదీనగూడలోని మై హోమ్ జెవెల్ గేటెడ్ కమ్యూనిటీలో వైభవంగా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి. మై హోమ్ జెవెల్ సొసైటీ (ఎంహెచ్ జెఎఫ్ఓఎంఎంఎసిఎస్ఎల్) ఆధ్వర్యంలో సెంట్రల్ పార్కులో పర్యావరణహితమైన భారీ మట్టి వినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠించారు. భారీ మండపమును సుందర మనోహరంగా తీర్చిదిద్ది లంబోదరుడుకి పూర్తి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో కమ్యూనిటీలోని మహిళలు, యువతులు, చిన్నారులు చేస్తున్న ఆధ్యాత్మిక, సాంప్రదాయ నృత్యాలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక విపరీత ధోరణులకు భిన్నంగా పూర్తి ఆధ్యాత్మికతతో సంప్రదాయబద్ధంగా సొసైటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో మై హోం జెవెల్ సొసైటీ సభ్యులు, ప్రతినిధులు, కమ్యూనిటీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, తీర్థ ప్రసాదములు స్వీకరిస్తున్నారు

# పేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- బాధితుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 29:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నాడు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. కష్టకాలంలో ప్రాణాలను కాపాడడంలో సీఎంఆర్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏకాంత్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షురాలు కల్పన గౌడ్, నాయకులు పట్వారీ శశిధర్, వెంకన్న, తిరుపతి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం మరింత బలపడాలి

- శ్రీ ఉషా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి






**కొత్తగూడెం ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణం వైద్యరంగంలో మరింత బలోపేతం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఓల్డ్ డిపో ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ ఉషా మల్టీ స్పెసిలిటీ అండ్ డయాలసిస్ ఆస్పత్రిని శుక్రవారం అయన ప్రారంభించి ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్యశాల వివిధ జబ్బులు, ప్రాణాంతక వ్యాధులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదవర్గాల ఆధునిక వైద్య సౌకర్యంలో అందుబాటులోకి వస్తుండటం శుభపరిణామమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కేవలం లాభాల కోసం కాకుండా ప్రజాసేవా భావంతో ముందుకు రావాలని, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో అవసరమైతే ఉచిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్యసేవలు అందరికీ హక్కుగా మారేలా ప్రభుత్వము కూడా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి, పేదలకు సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, విజయకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో- కన్వీనర్ సోమేష్ నాయుడు



**కాప్రా, ఆగస్టు29,(నవభూమి న్యూస్):** భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ గా సోమేష్ నాయుడు నియమితులయ్యారు. శుక్రవారం భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ కన్వీనర్ చల్ల నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా సోమేష్ నాయుడు మాట్లాడుతూ భాగ్యనగర్ ఉత్సవ సమితి అదే ఆదేశానుసారం పని చేస్తూ, గణేష్ మండప నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం ఇచ్చిన భాగ్య నగర్ ఉత్సవ సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దారి సంపత్,మర్రి మోహన్ రెడ్డి, వెంకట చలం, తుమ్మల సంధ్యారెడ్డి,ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ ఉమా శ్రీధర్, సతీష్ బాబు ,సతీష్ రెడ్డి, కుమారస్వామి, రమేష్ యాదవ్,అప్పినాయి, అతిథి రాజు, గగన్ కుమార్, పరికిబండ సందీప్ ,రాజు, మల్క రమాదేవి, ప్రభాకర్,శివ కామేశ్వరి, రాములు యాదవ్, పవన్, కిషోర్ పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజుకు సత్కారం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పార్టీ సీనియర్ నాయకుడు తోట వీరభద్రం, మున్నూరుకాపు సంఘం 33వ డివిజన్ (గాంధీనగర్) అధ్యక్షులు మార్తా నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి అల్లం వీరభద్రంలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. నర్సింహారావు, వీరభద్రంలు సంఘం డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - 29:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం - 130 డివిజన్ రామ్ రెడ్డి నగర్ పరిధిలో కృష్ణారెడ్డి సంతోష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని అన్నదాన కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నాకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారులి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్ పటేల్, కరణ్, చందు, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, సుబ్బు, నితీష్, రాజేష్, కోటి రెడ్డి, సతీష్, దయాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, శివ, సంతోష్ ముదిరాజ్ పాల్గొన్నారు

## అల్వాల్ తహసిల్ కార్యాలయం త్వరలో

# లయోలా హైస్కూల్‌కు తరలింపు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29 :** అల్వాల్ సర్కిల్ ఏ బ్లాక్ అద్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి నివాసంలో పత్రిక సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అద్దె భవనంలో ఉన్నటువంటి తహసిల్దార్ కార్యాలయం తరలించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు చొరవతో ఫాదర్ బాలయ్య నగర్ లో ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెలియపరిచారు. వీలైన తొందర్లో అన్ని విధాల ఏర్పాటుచేసి ప్రారంభోత్సవం అవుతుందని పేర్కొన్నారు కానాజీ గూడ లో పూర్తి చేసుకున్న కల్వర్టు పనులు అతి తొందరలో ప్రజలందరికీ అందుబాటులోకి వస్తుందని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మచ్చ



బొల్లారం డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి కృష్ణ గౌడ్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు

# భరతమాత ముద్దుబిడ్డ విశ్వ విజేత ధ్యాన్ చంద్

■ **నూతనంగా ఏర్పాటు చేసిన అథ్లెటిక్ బాస్కెట్ బాల్ పుట్ బాల్ కోర్టును ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్, చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దుండిగల్ ఎంఎల్ ఆర్ఐటి కళాశాలలో, ముఖ్య అతిథిగా హాజరై నూతన అత్లేటిక్, బాస్కెట్ బాల్,ఫుట్ బాల్ కోర్టుప్రారంభించడం జరిగింది ఈకార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటి చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారీ , ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు సెన్సార్ బోర్డు మెంబెర్ దాసరి శ్యామ్ రావ్ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి,సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి,ఎంజంగారెడ్డి,యశ్వంత్ రెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు తురాయి భానుగౌడ్, డి సీతారాంరెడ్డి,ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,రోజా, కార్యదర్శి రాజ్ కుమార్, కోశాధికారి కొమ్ము ప్రశాంత్,శ్రీధర్ గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు ఎంపీ ఈటల





మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం అంటే భారత గడ్డమీద పుట్టిన హాకీ ఒంటి చేత్తో గెలిపించిన భారతమాత ముద్దు బిడ్డ విష్వ విజేత ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాం ప్రపంచంలో ఎక్కడ లేని యువ సంపద కేవలం భారతదేశానికి మాత్రమే ఉన్నది యువత వ్యాసనాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని అన్ని క్రీడల్లో రానించి దేశానికి గొప్ప పేరు తీసుకొని రావాలని సూచించారు. ప్రస్తుతం దేశానికి ఒక గొప్ప నాయకులు నరేంద్ర మోడీ దేశాన్ని వృద్ధిలో 11 వస్తానం నుండినాల్గవస్థానానికితీసుకువచ్చారు త్వరలో మొదటి స్థానానికి వచ్చే రోజు త్వరలో ఉంది దానికి ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువకులు మేకిన్ ఇండియా లో భాగంగా దేశంలో నైపుణ్యంతో నూతన నిర్మాణానికి నాంది పలికి మరియు స్వదేశీ వస్తువులు ప్రోత్సహించాలని సూచించారు

# నాగారం రోడ్డు విస్తరణ పనులపై ఇలంబర్తికి వినతి

■ **మాజీ చైర్మన్ చంద్రారెడ్డి**

**నాగారం, ఆగస్టు 29,(నవభూమి న్యూస్):** నాగారం నుండి యన్నంపేట వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు అభివృద్ధి పనులను నత్తనడక నడుస్తున్న కారణంగా ఎంతో మంది ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ రోడ్డు పనులు గురించి స్తానిక నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలంగాణ సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అధికారులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇలంబర్తి ఐఏఎస్ ని కలిసి నాగారం నుంచి యమ్నంపేట్ వరకు జరిగే రోడ్డు విస్తరణ పనుల గురించి వివరిస్తూ నత్తనడక రోడ్డు విస్తరణ వలన ఈ రోడ్డులో అనేక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఇప్పటివరకు సుమారు ఐదు మంది ప్రాణాలు కోల్పోయారని, రోడ్డు పనులు పూర్తి చేయాల్సిన సమయం దాటిపోయిన పనులు నత్త నడక నడుస్తున్నాయని, నాగారం మున్సిపల్ ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఈ ప్రధాన రహదారిని త్వరగా





పూర్తి చేయాలని విన్నవించారు. అనంతరం తక్షణం ఎస్ సీ కీ ఫోన్ చేసి రెండు రోజుల్లో పనుల మీద సమీక్ష జరిపి తక్షణమే నాకు నివేదిక ఇవ్వాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించడం జరిగింది. అదేవిధంగా హెచ్ఆర్డిసిఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ ని కలసి సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్కకిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల కమిటీ 70వ వార్షికోత్సవంలో 69 అడుగుల బంకపై సహజ రంగులతో నిర్మితమైన విఘ్నేశ్వరుని వద్ద పూజలు



**ఖైరతాబాద్ ఆగస్టు 29( నవభూమి ప్రతినిధి)** ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల కమిటీ 70వ వార్షికోత్సవంలో 69 అడుగుల బంకపై సహజ రంగులతో నిర్మితమైన విగ్నేశ్వరుని పాదాల వద్ద పూజా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జై గణేష్ భక్తి సమితి గౌరవ అధ్యక్షులు ఎం.ఎల్.సి శ్రీ బొగ్గారాపు దయానంద్ గుప్తా , రాష్ట్ర చైర్మన్ శ్రీ కే.ఎస్. ఆనంద్ , జాతీయ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జైన్ కుమార్ , ఉపాధ్య క్షులు లయన్ డాక్టర్ బి. విజయ రంగ , కమ్మరి మహేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కోలా శ్రీనివాస్ మీడియా కన్వీనర్ కొట్టం జంగయ్య యాదవ్ శ్రీమతి దేవిరెడ్డి సునీత ఎన్ . శ్రవణ్ కుమార్, ఎం.సుజిత్ కమిటీ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రేణుక, రాజు నాయక్‌తో తాండ అభివృద్ధి సాధ్యం



**శంషాబాద్ ఆగస్టు 29( నవభూమి ప్రతినిధి)** మండలంలోని అల్లి కోల్ తండా గతంలో మాజీ సర్పంచ్ గా పని చేసిన కెతవత్ రేణుక రాజు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలతో తండాకు అభివృద్ధికి ఎంతో కష్టపడి పని చేశారని గిరిజనులు అంటున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిజెపిలో ఉండి కూడా ప్రభుత్వా నిధుల కోసం ఎంతో శ్రమపడి తండాన్ని అభివృద్ధి చేశాడని గిరిజనులు తండావాసులు అంటున్నారు తండాలోని రోడ్లు మార్గం కానీ డ్రైనేజ్ సమస్యలు కానీ ప్రతి దానిపై దృష్టి పెట్టి ప్రజల సంక్షేమ కోసం అభివృద్ధి కోసం ఎంతో కష్టపడిన నాయకుడు రాజు నాయక్ అని అన్నారు కనుక ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో కూడా సర్పంచ్ గెలవడం ఖాయమని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు తండాలో సమస్యలతో పాటు హిందూ సంప్రదమైన దేవాలయాలను కూడా నిర్మించారని తండాలో ఏ విషయమైనా సమస్య అయినా ఎదురైతే సమన్వయంగా సమస్యను పరిష్కరించే నాయకుడు కేతావత్ రాజు నాయక్ అని గిరిజనులు అంటున్నారు ఎన్నికలు వస్తే మాత్రం ఎక్కువ ఓటు బ్యాంక్ సాధించే అవకాశం రాజు నాయక్ పై ఉందని అన్నారు

## మరణించిన మున్సిపల్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చేతుల మీదుగా జ్యోతి నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూషణ్ రావు ఇటీవల చనిపోయిన మున్సిపల్ కార్మికుడు లక్ష్మణ్ కుటుంబానికి 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్ హాజరైనారు



# ‘జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశం’

- శుక్రవారంనాడు న్యూ ఢిల్లీలోని కర్ణాటక భవన్లో కర్ణాటక ప్రభుత్వ ఆధ్వర్యంలో సమావేశం
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క హాజరు




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29** :ఈ సందర్భంగా 15 కీలక అంశాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు 1. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రేట్ల హేతుబద్ధీకరణకు మద్దతు ఇవ్వడానికి మనమందరం సిద్ధంగా ఉన్నప్పటికీ.. సంక్షేమ పథకాలపై ప్రతికూల ప్రభావం చూపే నష్టం గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి.

2. బహుళ పార్టీ వ్యవస్థ కలిగిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో.. ప్రతి రాష్ట్రం ముఖ్యమైనది. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, కేంద్రం నేరుగా లేదా కౌన్సిల్ ద్వారా రాష్ట్రాలను సంప్రదించి ఉండేది. కానీ.. దురదృష్టవశాత్తు రేటు హేతుబద్ధీకరణ ప్రకటన ఏకపక్షంగా జరిగింది.

3. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. తెలంగాణకు చాలా నిధులు అవసరం. చాలా ఆకాంక్షలు ఉన్నాయి. మేము దశాబ్దాలుగా ఆందోళనకు దిగాము. చివరకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని పొందాము.

4. రాష్ట్రాన్ని బాగు చేయడానికి నిధులు అవసరం. సరైన పన్ను విధించడం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

5. రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందని, దానికి పరిహారం చెల్లిస్తామని జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు.

6. 5 సంవత్సరాల కాలంలో జీఎస్టీ ద్వారా ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేశారు. తద్వారా పరిహార సెస్సును నిలిపివేయవచ్చు.

7. తెలంగాణ జీఎస్టీ ఆదాయం 2024-25 వరకు మాత్రమే 10 శాతం సాధించిందని గుర్తించాం. ఇది వ్యాట్‌లో 18 శాతంఉంది.

8. తెలంగాణ ఆర్థిక చర్యల స్వేచ్ఛతో వ్యాట్‌ను కొనసాగించి ఉంటే.. 2024-25 సంవత్సరానికి ఆదాయం రూ.69,373 కోట్లు ఉండేది. జీఎస్టీ ద్వారా ఆదాయం రూ.42,443 కోట్లు మాత్రమే వచ్చింది.

9. రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వసూళ్లు 39 శాతమే. అందువల్ల, జీఎస్టీ రేట్లలో ఏవైనా తగ్గింపులు ఉంటే.. కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

10. ప్రతిపాదిత రేటు హేతుబద్ధీకరణ కారణంగా తెలంగాణ రాష్ట్రం కనీసం రూ.5,100 కోట్లు నష్టపోతుందని అంచనా. విభజనతో పాటు, నష్టం దాదాపు రూ.7,000 కోట్లు ఉంటుంది. ఇది జీఎస్టీ ఆదాయంలో దాదాపు 15 శాతం. ఇది మొత్తం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

11. తెలంగాణ ఆదాయంలో 80 శాతం కంటే ఎక్కువ సంక్షేమ వ్యయం కోసం ఉద్దేశించబడింది.

12. తెలంగాణలో విలాసవంతమైన వస్తువులపై సెస్ వాటా రాష్ట్రానికి వచ్చే జీఎస్టీలో 15 శాతం మాత్రమే.

13. తెలంగాణ జీఎస్టీ, జీఎస్డీపీ నిష్పత్తి 2022-23లో 3.07 శాతం నుండి 2024-25లో 2.58 శాతానికి క్రమంగా తగ్గుతోంది. రేటు హేతుబద్ధీకరణ దీనిని మరింత తగ్గిస్తుంది.

14. రాష్ట్రాలకు పన్ను విధించడంలో స్వేచ్ఛ లేనప్పుడు, అంతరాన్ని తగ్గించడానికి అదనపు ఆదాయానికి తగిన విధానాన్ని ప్రవేశపెట్టకపోతే ఆర్థిక భారం భారీగా ఉంటుంది.

15. తెలంగాణ రేటు హేతుబద్ధీకరణకు మద్దతు ఇస్తుంది. కానీ.. రెండు తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలి.

(1) రాష్ట్రాల ఆదాయాలను రక్షించడం, రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్యక్రమాలను కొనసాగించేలా తగిన పరిహార విధానాన్ని రూపొందించాలి.

(2) పన్ను తగ్గింపు / మినహాయింపు నిజంగా సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాల సమూహాలకు చేరేలా ఉండాలి.. అని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో.. కర్ణాటక - కృష్ణ బైరేగౌడ (రెవెన్యూ మంత్రి), తెలంగాణ - మల్లు భట్టి విక్రమార్క (ఉప ముఖ్యమంత్రి %ఉ% ఆర్థిక మంత్రి), పంజాబ్ - హర్పాల్ సింగ్ చీమా (ఆర్థిక మంత్రి), కేరళ - కే. ఎన్. బాలగోపాల్ (ఆర్థిక మంత్రి), జార?ండ్ - రాధా కృష్ణ కిషోర్ (ఆర్థిక మంత్రి), తమిళనాడు - తంగం తెన్నరసు (ఆర్థిక మంత్రి), హిమాచల్ ప్రదేశ్ - రాజేష్ ధర్మాని (సాంకేతిక విద్యా మంత్రి), పశ్చిమ బెంగాల్ - ఉజ్జయిని దత్తా (రెసిడెంట్ కమిషనర్) లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం భట్టి విక్రమార్క విలేఖరులతో మాట్లాడారు. ‘సెప్టెంబర్ 3వ తేదీన తమిళనాడు భవన్‌లో ఇదే అంశంపై బ్రేక్‌ఫాస్ట్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అక్కడ కూడా కీలక అంశాలపై చర్చించి.. కేంద్రానికి నివేదిస్తాం. త్వరలోనే జరగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలను లేవనెత్తుతాం. చాలా రాష్ట్రాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. అందుకే కేంద్రం జీఎస్టీ హేతుబద్ధీకరణ అంశంపై ఆలోచన చేసి.. సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. తెలంగాణలో సంభవించిన వరదలకు సంబంధించి.. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేశారు. త్వరలోనే ఆ నివేదికను కేంద్రానికి సమర్పించి.. సాయం కోరతాం’ అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పౌర సంబంధాల అధికారి, తెలంగాణ సమాచార కేంద్రం, న్యూఢిల్లీచే జారీ చేయబడినది.

# ఘనంగా కాప్రా ప్రెస్ క్లబ్‌లో వినాయక చవితి వేడుకలు

- గణపతి పూజల్లో కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు





**కాప్రా, ఆగస్టు29,(నవభూమి న్యూస్):** వినాయక చవితి వేడుకలలో భాగంగా కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మూడవ రోజు (శుక్రవారం) పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, గడ్డం యాదగిరి గౌడ్, కమలానగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొజ్జ రాఘవరెడ్డి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ ఐక్యత, సాన్నిహిత్యం, సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. ఇలాంటి వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు బంధాలను మరింత బలపరుస్తాయి అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వినాయకుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బి.అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి, శనిగరం అశోక్, పటేల్ నర్సింహులు, రామచంద్ర మూర్తి, డి.శ్రీనివాసరావు, ఓ.నర్సింహా, నిరంత్, గంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఎంపీ ఈటల రాజేందర్‌కు మేడ్చల్ ప్రజల తరపున ధన్యవాదాలు






**మేడ్చల్ ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** జెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి వైయస్ఆర్.శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గం లోని శామీర్ పేట్,బాలాజీ నగర్,జవహర్ నగర్ లలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో ఫర్నిచర్ ఆర్ఓ ప్లాంట్‌లను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5 పార్కులలో ఓపెన్ జిమ్‌లను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ బిపిసిఎల్ మహిత యన్జీఓ వారి సహకారంతో సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయించి వాటిని నేడు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషదాయకం అని హర్షం వ్యక్తం చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి .ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు పాటు పడే ఈటల రాజేందర్ పనితీరు తమ లాంటి వారికి ఒక దిక్సూచి లాగా ప్రజా క్షేత్రంలో అనునిత్యం ప్రజల కొరకు పాటుపడేందుకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు

# గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి యువజన నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసినఅన్నదానకార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పల్లా వెంకటరెడ్డి. గణేష్. వీరస్వామి. గణేష్ పటేల్. వీరాచారి. విట్టల్ ముదిరాజ్. బ్రహ్మచారి. మైలారం రాజు. హనుమంతు. తిరుపతి రావు. శివ కుమార్. తదితరులు పాల్గొన్నారులి





# నిమ్స్‌లో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై
## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29 :** హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. నిమ్స్‌లో ఈ ఏడాది తొలి 7 నెల్లలో (జనవరి నుంచి జులై) 5 లక్షల 44 వేల మందికి వైద్య సేవలు అందించామని బీరప్ప తెలిపారు. ఇందులో సగానికిపైగా ఆరోగ్యశ్రీ, ఈజేహెచ్ఎస్ వంటి ప్రభుత్వ పథకాల కింద ఉచితంగా చికిత్స పొందారని ఆయన తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, నిమ్స్‌కు వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని బీరప్ప వివరించారు. ఈ ఏడాది ఇప్పటికే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు కూడా చేశామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు, సిబ్బందిని మంత్రి అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో నిమ్స్‌కు వస్తున్న పేషెంట్ల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. వీలైనంత త్వరగా పేషెంట్లను అడ్మిట్ చేసుకుని, ట్రీట్‌మెంట్ అందించాలని సూచించారు. ఎమర్జన్సీ వార్డులో అవసరమైన చికిత్స అందించి, సంబంధిత వార్డుకు పేషెంట్‌ను షిఫ్ట్ చేయాలన్నారు. ప్రస్తుతం నిమ్స్ ఎమర్జెన్సీకి రోజుకు 80 నుంచి వంద మంది పేషెంట్లు వస్తున్నారని డైరెక్టర్ బీరప్ప తెలిపారు. ఇందులో సగం మందికిపైగా పేషెంట్లు ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొంది, పరిస్థితి విషమించాక చివరి నిమిషంలో నిమ్స్‌కు వస్తున్నారని బీరప్ప వెల్లడించారు. కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ ఆపరేషన్లు చేసి, పేషెంట్లు పూర్తిగా కోలుకోకముందే వారిని డిశ్చార్జ్ చేసి, నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు పంపిస్తున్నారని బీరప్ప వివరించారు. ఇలాంటి కేసుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎమర్జన్సీకి వచ్చే పేషెంట్లలో నేరుగా నిమ్స్‌కు వచ్చే వారికి, ప్రభుత్వ హాస్పిటల్స్ నుంచి రిఫరల్‌పై వచ్చే వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ నుంచి వచ్చే పేషెంట్ల విషయంలోనూ సానుభూతితో వ్యవహరించి చికిత్స అందించాలన్నారు. ఆపరేషన్ల తర్వాత, చికిత్స మధ్యలో పేషెంట్లను డిశ్చార్జ్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్, ఇతర ప్రభుత్వ హాస్పిటళ్ల ఎమర్జన్సీ డిపార్ట్‌మెంట్ల నడుమ సమన్వయం ఉండాలని, ఒక హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో బెడ్లు నిండుకున్నప్పుడు పేషెంట్‌ను మరో హాస్పిటల్‌కు రిఫర్ చేసి అక్కడ అడ్మిట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేషెంట్‌ను రిఫర్ చేయడానికి ముందే అవసరమైన ప్రాథమిక చికిత్స అందించి, స్టేబుల్ చేయాలన్నారు. ఒక హాస్పిటల్ నుంచి మరో హాస్పిటల్‌కు పంపించేటప్పుడు ఆ పేషెంట్‌తో పాటు అవసరమైతే అంబులెన్స్‌లో ఒక డాక్టర్‌ను పంపించాలని మంత్రి సూచించారు. పేషెంట్ల అడ్మిషన్, రిఫరల్ విషయంలో డ్యూటీ డాక్టర్లు, ఆర్ఎంవోలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజారావు డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ఫలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు

- వచ్చే 2 రోజుల్లో రాష్ట్రానికి చేరుకోనున్న 21,325 మెట్రిక్ టన్నుల యూరియా - మంత్రి తుమ్మల
- సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్రు, కరాయికల్ పోర్టుల నుండి రానున్న మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా - మంత్రి తుమ్మల
- సెప్టెంబర్ నెలలో రైతుల అవసరాలను తీర్చేందుకు తక్షణమే అదనపు యూరియా కేటాయింపులు చేయాలని కేంద్ర మంత్రి నడ్డాకి మంత్రి తుమ్మల లేఖ
- పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం
- వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29:** లో యూరియా ఉత్పత్తి ఆగిపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాటు కోసం యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రానున్న రెండు రోజులలో రాష్ట్రానికి కంపెనీల నుండి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి అన్నారు. ఈ యూరియా రాష్ట్రంలోని గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, వరంగల్, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లి ప్రాంతాలకు చేరుకుటుందని, అక్కడి నుండి డిమాండ్ పరంగా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ మొదటి వారంలోగా కంపెనీల నుండి దామ్రు, గంగవరం, కరాయికల్ పోర్టుల ద్వారా మరో 27,950 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని, ఈ యూరియా ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్, జగిత్యాల, నాగిరెడ్డిపల్లి ప్రాంతాలకు చేరుకోనుందని అన్నారు.

**కేంద్ర మంత్రి నడ్డాకి లేఖ....**

సెప్టెంబర్-2025 నెలలో రైతుల అవసరాలను తీర్చేందుకు తక్షణం అదనపు యూరియా కేటాయింపులు చేయాలని, కేంద్ర మంత్రి నడ్డాని లేఖ ద్వారా మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వరి పంటకు మొదటి, రెండవ విడతల యూరియా వేయడం జరుగుతోందని, త్వరలో మూడవ విడతతో పాటు ఎం.ఓ.పీ. వాడకం కూడా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కేవలం వరి పంటకే సెప్టెంబర్ నెలలో 2.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ఆయన వివరించారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు రాష్ట్రానికి 2.38 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడిందని మంత్రి తెలిపారు. ఈ లోటు రైతులపై తీవ్ర ప్రభావం చూపిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న యూరియా స్టాక్ కేవలం 30,000 మెట్రిక్ టన్నులు మాత్రమేనని, రోజుకు 9,000 నుండి 11,000 మెట్రిక్ టన్నుల వరకు అమ్మకాలవుతున్నాయని మంత్రిగారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ (%ణశీఖీ%) రాష్ట్రానికి అదనంగా 2.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని, అలాగే సెప్టెంబర్ నెలకు ఇప్పటికే ఆమోదించిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరాకు తోడుగా ఈ అదనపు కేటాయింపును మంజూరు చేయాలని మంత్రి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. అంతేకాక, కాకినాడ పోర్టుకు చేరనున్న నౌకలోని 47,500 మెట్రిక్ టన్నులు మరియు గంగవరం పోర్టుకి చేరనున్న రెండు నౌక %-% 45,000, 44,000 నుండి 20,000 మెట్రిక్ టన్నుల యూరియా చొప్పున రాష్ట్రానికి మంజూరు చేయాలని అభ్యర్థించారు.

**పంట నష్టం సమగ్ర నివేదిక....**

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జరిగిన పంట నష్టంపై సమగ్ర నివేదిక



తయారుచేయాలని మంత్రిగారు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయని, అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి, పంటనష్టంపై సమగ్ర నివేదిక తయారుచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రివరద ప్రభావిత ప్రాంతాల జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. గోదావరి వరద ప్రవాహ ఉధృతి పెరగడంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడం జిల్లా కలెక్టర్లను మంత్రిగారు అప్రమత్తం చేశారు. జిల్లాలలోని రిజర్వాయర్లు, నీటి ప్రాజెక్టులపై మంత్రిగారు ఆరా తీశారు. వరద ఉధృతి పెరిగి వాగులు, కల్వర్టుల దగ్గర నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# నేడు యాప్రాల్‌లో సివిల్ రైట్స్ డే

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** అల్వాల్ మున్సిపల్ పరిధిలోని యాప్రాల్ లో సివిల్ రైస్ డే నిర్వహిస్తున్నట్లు మల్కాజ్గిరి డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శరణగిరి తెలిపారు . యాప్రాల్ బస్టాండ్ లోని అంబేద్కర్ సంఘం భవనంలో నిర్వహించనున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులకు ఇతర ప్రజా సంఘాలకు ,కుల సంఘాలకు మనవి దీవి 30.08.2025 శనివారం ఉదయం 10 గంటలకు యాప్రాల అంబేద్కర్ భవన్లో (యాప్రాల్ బస్టాండ్) వద్ద అల్వాల్ మండల్ తహసిల్దార్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ ప్రజా హక్కులు గూర్చి వివరించుటకు వారి సందేశాలు వినిపించడానికి మరియు మన ప్రజా హక్కుల గురించి, మన అభిప్రాయాలను కూడా తెలుకొనుటకు వస్తున్నారని వివరించారు. ఆధ్వర్యంలో మాట్లాడుటకు వస్తున్నారు ఈ కార్యక్రమము ప్రభుత్వం ప్రతి నెలకు ఒకసారి ఆయా ఏరియాలలో సమావేశాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా యాప్రాల్లో కూడా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది కావున పైన తెలిపిన ప్రజా సంఘాలు మరియు గ్రామ పెద్దలు,ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి సివిల్ రైట్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శరణగిరి విజ్ఞప్తి చేశారు

# మత్స్య శాఖ అధికారి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ 'మెట్టు సాయికుమార్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 29:** మత్స్య శాఖ అధికారి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ 'మెట్టు సాయికుమార్' 42 సం.రాలు అత్యంత చిత్త శుద్ధితో దిగ్విజయంగా మత్స్య శాఖలో ఉద్యోగ జీవితాన్ని గడిపి, విశేష సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దహగం సతీష్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ లి'మెట్టు సాయికుమార్' పాల్గొన్నారు. పదవి విరమణ పొందిన మత్స్యశాఖ అధికారి సతీష్ ని శాలువాతో సత్కరించి, మత్స్యశాఖకు వారి చేసిన సేవలను గుర్తు చేసి అభినందించారు.

# ఎంఎన్ రెడ్డి నగర్‌లో వినాయకుడు వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం, 132 డివిజన్, ఎం.ఎన్.రెడ్డి నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక యూత్, సంఘం కాలనీవాసులు శ్రీ వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపారు అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీవినాయక నవరాత్రి వేడుకలు సాంస్కృతిలో కార్యక్రమం భజన హరికథ ఆటపాటలతో రంగ రంగ వైభవంగా జరిగినాయి .ఈ కార్యక్రమం లో నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి గోదావరి హోమ్స్ ఎల్లాగౌడ్, సమ్మయ్య పాల్గొన్నారు.



# కౌకూర్‌లో చిన్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి నీటి గుంట ఏర్పాటు

■ మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29 :** గత 4 సంవత్సరాలుగా కౌకూర్ ప్రాంత ప్రజల కోసం వినాయకుని నిమజ్జనానికి ప్రత్యేకంగా వాటర్ పౌండ్‌ను ఏర్పాటు చేయించిన మైనంపల్లి హనుమంత్ రావుకి కౌకూర్ ప్రజలంతా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు సామాజిక సేవాకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ "అల్వాల్ మున్సిపల్ సర్కిల్‌లోని మచ్చ బొల్లారం డివిజన్ మరియు కాంటోన్మెంట్ ప్రాంతాలకు కూడా ఉపయోగపడే విధంగా, కౌకూర్ బస్టాప్ ఎదుట ఉన్న ప్రదేశంలో వాటర్ పౌండ్ ఏర్పాటుకు కృషి ప్రధాన కారణమైంది. ఈ ప్రదేశంలో గతంలో గుంతలు ఉండేవి. ప్రతి గురువారం కూరగాయల మార్కెట్ వేసుకునే ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉండేది.ఆర్మీ సైన్యం ఈ స్థలాన్ని డెవలప్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడంతో సమస్య మరింత పెరిగింది. ఈ విషయాన్ని మైనంపల్లి హనుమంతరావుకు తెలియజేసిన వెంటనే, సాంకేతికంగా ఆలోచించి వాటర్ పౌండ్‌ను ఏర్పాటు చేశారు. దాంతో కౌకూర్ పరిసరాల్లోని 31 కాలనీల ప్రజలు ప్రతి ఏడాది కలుషితం లేని నీటిలో గణేష్ నిమజ్జనం చేసుకునే అవకాశం లభిస్తోంది. నిమజ్జనం అనంతరం కూడా ఈ ప్రదేశం వారానికోసారి జరిగే కూరగాయల మార్కెట్‌కు, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా మారి ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తోంది. మైనంపల్లి హనుమంత్ రావు కృషితో ఏర్పడిన ఈ సదుపాయాలను కౌకూర్ ప్రజలు ఆనందంగా ఆస్వాదిస్తున్నారు. ఈ వాటర్ పౌండ్ ఏర్పాటులో సహకరించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్ కి, డి ఇ మహేష్‌కి కూడా కౌకూర్ ప్రజలు రుణపడి ఉంటారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శివరాజ్, మనిషి, కిషోర్, శ్రీనివాస్ మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఉదయ్ వాటర్ ప్లాంట్ వెంటనే తిరిగి ప్రారంభించాలి లేదంటే 40ప్లాంట్లను సీల్ చేయాలి

■ ఎమ్మెల్యే వివేక్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశార్

■ ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తాం





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జగత్‌గిరిగుట్టలో పున్నా రెడ్డి బీజేపీ నాయకుడి కుమారుడు ఉదయ్ అంగవైకల్యం కలిగిన - మూగ చెవిటి) నడుపుతున్న వాటర్ ప్లాంట్‌ను ఎమ్మార్వో అధికారులు, స్థానిక బిఆఎస్ ఎమ్మెల్యే సహకారంతో రాజకీయ కక్షసాధింపుగా సీజ్ చేశారు. ఒక అంగవైకల్యం ఉన్న వ్యక్తిని ఇలా లక్ష్యంగా చేసుకోవడం అన్యాయం. ప్రస్తుతం అదే ప్రాంతంలో నడుస్తున్న 40 వాటర్ ప్లాంట్లు యథావిధిగా పనిచేస్తుండగా, కేవలం ఉదయ్ ప్లాంట్‌ను మాత్రమే సీజ్ చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం.ప్రత్యేకంగా ఇప్పుడు వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాలకు ఉచితంగా నీటి సరఫరా అందిస్తున్న సమయంలో రాజకీయ కారణాలతో ప్లాంట్‌ను సీజ్ చేయడం ఎంతవరకు సబబు? ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యే.ఈరోజు వినతిపత్రం అధికారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బిఆర్ ఎస్ ఎమ్మెల్యే వివేకానంద డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

అలాగే, స్థానిక బీజేపీ నాయకుడు కూడా బిఆర్ ఎస్ నా యకులకు సహకరించడం బాధాకరమని అన్నారు.మేము డిమాండ్ చేస్తున్నది.వెంటనే ఉదయ్ వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించి, ఆయనకు న్యాయం చేయాలి.లేదంటే, మిగిలిన 40 ప్లాంట్లను కూడా సీజ్ చేయాలి., మా డిమాండ్ నెరవేర్చని పక్షంలో రాబోయే మంగళవారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో పులి బలరాం, భీమ్ రాజ్, పున్నా రెడ్డి, శ్రీరాములు, మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, సాయి నేత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో యుద్ధ ప్రాతిపాదికన పారిశుధ్య పనులు చేపట్టాలి



**గార్ల, నవభూమి, ఆగస్టు 29:** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో గ్రామ పంచాయితీలలో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, తక్షణమే సంబంధిత అధికారులు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు కోరారు. గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామంలో కె.బాల అధ్యక్షతన గురువారం జరిగిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సరంన్నర నుండి గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల పంచాయతీల పాలన ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో డ్రైనేజీ లు చెత్తాచెదారం తో నిండి ఉన్నాయని,పిచ్చి మొక్కలు పెరిగి దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు.అనేక గ్రామాల్లో వీధి లైట్లు మరమ్మత్తులకు గురై ప్రజలు నడవడానికి అవస్థలు పడుతున్నారయన్నారు.విష జ్వరాలు ప్రబలకు ముందే గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని లేనిపక్షంలో గ్రామ పంచాయతీల కార్యాలయాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు

## ఫార్మసీ అండ్ సైన్స్‌లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డేలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, భద్రారెడ్డి

### తాజ్ కృష్ణలో జరిగిన ఎడ్యుకేషన్ ప్రమోషన్ సొసైటీ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ








**మేడ్చల్ ఆగష్టు 29:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడలోని మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మసి అండ్ సైన్స్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే 2025 కార్యక్రమంలో పాల్గోని పట్టభద్రులైన విద్యార్థిని విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా,హైదరాబాద్ తాజ్ కృష్ణ జరిగిన ఎడ్యుకేషన్ ప్రమోషన్ సొసైటీ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా 2047 ప్రారంభ వేడుకల్లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి పాల్గొనడం జరిగింది

## విఘ్నేశ్వరుని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 29:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి న్యూ శ్రీనివాస కాలనీ లోనీ వివిధ వినాయకుడిని మండపాలలో ఘనంగా జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ మన్నే మహేష్ యాదవ్ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల ఉన్నతికి క్రీడలే కీలకం

- మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో యువతరం ముందుకు
- ఘనంగా క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి
- హాజరైన ప్రొఫెసర్ ఎటికాల పురుషోత్తం, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి










**హైదరాబాద్, ఆగష్టు 29:(నవభూమి ప్రతినిధి)** క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మాసాబ్ ట్యాంక్ లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ప్రాంగణంలో ఓ కార్యక్రమం జరిగింది. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ (టీసీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జాతీయ క్రీడా దినోత్సవం, క్రీడల ప్రాముఖ్యతపై యువతలో స్ఫూర్తిని నింపింది. ఈ సందర్భంగా క్రీడా రంగానికి విశేష సేవలు అందించిన ప్రముఖులకు "మేజర్" ధ్యాన్‌చంద్ స్మారక పురస్కారాలు - 2025 ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎటికాల పురుషోత్తం మాట్లాడుతూ... క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా తోడ్పడతాయని అన్నారు. "దేశాన్ని ముందుకు నడిపించగల క్రీడాకారులను పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సహించాలి" అని ఆయన ఉద్ఘాటించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ విద్యావేత్త, విద్యా రత్న లయన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యా వ్యవస్థలో శారీరక విద్యను తప్పనిసరి చేయాలని, క్రమశిక్షణతో కూడిన యువతను తీర్చిదిద్దేందుకు ఎన్‌సిసి శిక్షణను పాఠశాలల్లో అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న క్రీడా ప్రముఖులు తమ ప్రసంగాలతో యువతకు స్ఫూర్తినిచ్చారు:
మేజర్ కె.ఎ. శివ ప్రసాద్ (చెస్) మాట్లాడుతూ... చెస్ మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని, దీనిని చిన్న వయసు నుంచే నేర్చుకోవడం వల్ల మేధో వికాసం సాధ్యమని తెలిపారు. ప్రొ. ఖత్రోత్ దీపల (ఉస్మానియా యూనివర్సిటీ) తన ఉపన్యాసంలో... క్రీడలు విద్యలో ఒక భాగమని, ప్రతి పాఠశాలలో శారీరక విద్యా ఉపాధ్యాయులు ఉండాలని సూచించారు. డా. జి. కందల్ రెడ్డి (తెలంగాణ ఫిజికల్ డైరెక్టర్) మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రామీణ క్రీడా అవకాశాలు పెంచడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రొ. ఎం. శ్రీదేవి (ఆంధ్ర మహిళా సభ)... క్రీడల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సమాజ పురోగతికి సంకేతమని అన్నారు. మేజర్ డా. సిద్ధిక్ హసన్ (అన్వార్‌ఉలూం కళాశాల): క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తితోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. కాగా ఈ కార్యక్రమం యువ క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలిచింది. క్రీడలు, విద్య, క్రమశిక్షణల కలయికతోనే ఒక బలమైన, ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించవచ్చని ఈ వేడుక చాటి చెప్పింది

## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో వైభవంగా తెలుగు భాషా దినోత్సవం

**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్- ఆగష్టు 29:(నవభూమి ప్రతినిధి)-** "దేశభాషలందు తెలుగు లెస్స" అన్న కవి వాక్యానికి నిజమైన అర్థాన్ని చాటి చెబుతూ... శుక్రవారం దిల్సుఖ్ నగర్, బోడుప్పల్ ల లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగు భాష మాధుర్యం, వైభవాన్ని ప్రతిబింబిస్తూ పాఠశాల ప్రాంగణాన్ని సాంస్కృతిక వేదికగా ఆవిష్కరింపజేసింది. విద్యాసంస్థకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు అరుణ, వాణి పర్యవేక్షణలో 400 మందికి పైగా విద్యార్థులు వేమన శతక పద్యాలు, కవిత్వ పఠనాలు, నాటికలు, సాంప్రదాయ గేయాలతో తమ ప్రతిభ పాఠవాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు శ్రీమతి కోమటి రెడ్డి మంజుల రాణి, కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మాతృభాషలో పటిష్టమైన పునాది ఉంటేనే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. "మాతృభాషను ప్రోత్సహించడం ద్వారా మేధావి, క్రమశిక్షణ గల యువతను తీర్చిదిద్దగలుగుతాం" అని అన్నారు. డైరెక్టర్ శ్రీమతి మంజుల రాణి మాట్లాడుతూ... తెలుగు మన సంస్కృతి, మూలాలకు ప్రతీక అని, ఈ భాష పట్ల ప్రేమను పెంచుకోవాలని కోరారు.

మరో డైరెక్టర్ శ్రీ అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత మధురమైన భాషల్లో తెలుగు ఒకటని, ఈ భాషను చదివి రాయగలగడం గర్వకారణం కావాలని అన్నారు.

వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవి సంగీ మాట్లాడుతూ, తెలుగు కేవలం ఒక భాష కాదు, అది భావోద్వేగాల నిధి, జ్ఞాన సరోవరమని పేర్కొన్నారు.ఈ వేడుకలో విద్యార్థులు "తెలుగు భాషా ప్రతిజ్ఞ" చేసి, మాతృభాషను కాపాడటం మన అందరి బాధ్యత అని చాటి చెప్పారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణాన్ని సాంస్కృతిక వేదికగా మార్చి, విద్యార్థుల్లో మాతృభాష పట్ల గౌరవాన్ని ఇనుమడింపజేసింది.











## కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం

### విధి నిర్వహణలో బహుళల నుంచి కింద పడి, తీవ్రంగా గాయపడ్డ కార్మికుడు

### చికిత్స కోసం నిమ్స్ హాస్పటల్‌కు తరలింపు





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29(నవభూమి ప్రతినిధి)-** యాజమాన్యం పర్యవేక్షణలోపం కాంట్రాక్టు నిర్లక్ష్యం మూలంగా సూరారం పోలీస్ స్టేషన్ పరిధి,సూరారం కాలనీ వెళ్లే దారిలో కరెంట్ వైర్లకు ఆనుకుని భవన నిర్మాణం.భవనానికి అనుకుని ఉన్న విద్యుత్ తీగలు తగిలి కింద పడ్డ కార్మికుడు ప్లంబర్ సాల్ మాన్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పటల్‌కు తరలింపు పరిస్దితి విషమంగా ఉందనీ డాక్టర్లు అంటున్నారు జీహెచ్ఎంసీ(టౌన్ ప్లానింగ్అధికారుల పర్యవేక్షణ లోపం తో ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు

## నిమజ్జనానికి చెరువులను పరిశీలించిన కమిషనర్ వెంకటేశ్వర్, నాయక్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** గణేష్ నిమజ్జనం లో భాగంగా, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ స్టాఫ్ అందరికీ సూచనలు ఇవ్వడం జరిగింది, భౌరంపేటలోని పెద్దచెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించినారు, అదేవిధంగా మల్లంపేటలోని కత్వ చెరువు, పోచంపల్లి లోని కుడుకుంట చెరువు, దుండిగల్‌లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు ల వద్ద నిమజ్జనా కార్యక్రమాలను పర్యవేక్షించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోల్బియో డయాగ్నస్టిక్స్ సెబీ వద్ద

# డిఆర్హెచ్పి దాఖలు రూ.200 కోట్ల ఐపీఓ ప్రణాళికలు

**హైదరాబాద్, ఆగస్టు 29( నవభూమి):** టెమసెక్ మరియు మోపే మద్దతు పొందిన మోల్బియో డయాగ్నస్టిక్స్ లిమిటెడ్, గోవాలో ప్రధాన కేంద్రం కలిగిన పాయింట్-ఆఫ్-కేర్ ( పిఓసి ) డయాగ్నస్టిక్స్ కంపెనీ, తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్హెచ్పి) ను సెబీ వద్ద దాఖలు చేసింది. ఈ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ( ఐపిఓ ) ద్వారా సంస్థ రూ.200 కోట్ల విలువైన ఫ్రెష్ ఇష్యూతో పాటు, 1.25 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్ ) ద్వారా నిధులు సమీకరించనుంది.

ఓఎఫ్ఎస్ వాటాలను విక్రయించబోయే షేర్‌హోల్డర్లలో ఎక్సోరా ట్రేడింగ్ ఎల్.ఎల్.బి , డాక్టర్ చంద్రశేఖర్ భాస్కరన్ నాయర్, అబ్దుల్ ఖాదిర్ మొహమ్మద్ థెరువత్, చెవ్‌బాకా సర్వీసెస్ లిమిటెడ్, ఇండియా బిజినెస్ ఎక్సలెన్స్ ఫండ్ ఐఐఐ, వి సైన్సెస్ ఇన్వెస్ట్‌మెంట్స్ పీటిఈ . లిమిటెడ్., సుజయ్ లిమిటెడ్ తదితరులు ఉన్నారు.

డిఆర్హెచ్పి ప్రకారం, ఫ్రెష్ ఇష్యూ ద్వారా లభించే నిధులలో 99.3 కోట్లు కొత్త ఆర్‌డి ఫెసిలిటీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యాలయ మౌలిక వసతుల ఏర్పాటుకు వినియోగించనున్నారు. అలాగే రూ.73.5 కోట్లు గోవా యూనిట్ గోవా యూనిట్ విశాఖపట్నం యూనిట్లో ప్లాంట్, మెషినరీ, పరికరాల కొనుగోలుకు కేటాయించనున్నారు. మిగతా నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించబడతాయి.మోల్బియో ప్రధాన ఆవిష్కరణ 'ట్రూనాట్' ప్లాట్‌ఫామ్, 100 కంటే ఎక్కువ దేశాలలో పేటెంట్ పొందింది. ఇది బ్యాటరీ ఆధారిత పీసీఆర్ పాయింట్-ఆఫ్-కేర్ డయాగ్నస్టిక్ సొల్యూషన్, ట్యూబర్‌కులోసిస్, కోవిడ్-19, హెచ్ఐవీ, హెచ్‌పివి, హెపటైటిస్ బి సీ సహా 30 వ్యాధుల మాలిక్యులర్ టెస్టింగ్ను వేగంగా మరియు సులభతరం చేస్తుంది. 2000లో స్థాపించబడిన మోల్బియో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐదు తయారీ యూనిట్లను నడుపుతోంది. వీటిలో రెండు గోవా, ఒకటి విశాఖపట్నం, రెండు బెంగళూరులో ఉన్నాయి. గోవా, విశాఖపట్నం పీన్యా యూనిట్లు డివైసులు, టెస్ట్ కిట్ల తయారీకి కేటాయించబడ్డాయి. ఇక మాచోహల్లి యూనిట్ అనుబంధ సంస్థ ప్రోగ్నోసిస్ మెడికల్ సిస్టమ్స్ ద్వారా నిర్వహించబడుతూ, పోర్టబుల్ మరియు డిజిటల్ ఎక్స్-రే సిస్టమ్స్, ఫ్లోర్-మౌంటెడ్, సీలింగ్-సస్పెండెడ్ ఎక్స్-రే సిస్టమ్స్, సి-ఆర్మ్ సిస్టమ్స్ వంటి రేడియాలజీ ఉత్పత్తుల తయారీపై దృష్టి సారిస్తోంది.2025 మార్చి 31 నాటికి, కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 3,600 డివైసులు 3.9 కోట్ల 'ట్రూనాట్' టెస్ట్ కిట్లకు చేరుకుంది.

ఎఫ్ వై 25లో, మోల్బియో ?1,020 కోట్ల ఆదాయం నమోదు చేసి, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 21.98% వృద్ధి సాధించింది. ఆర్థిక సంవత్సరానికి రూ.138.5 కోట్ల నికర లాభం నమోదు అయింది.కోటక్ మహీంద్రా క్యాపిటల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్, జెఫ్రీస్ ఇండియా మరియు మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఐపిఓ కి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

# యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు విశాల్ గౌడ్

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 29:(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,మూడు గుళ్ల దేవస్థానం కమిటీ వారు,శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ గారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు వినాయక చవితిశుభాకాంక్షలనుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, కోశాధికారి పోతరాజ్ మహేందర్ కుమార్, మూడుగుళ్ల దేవస్థాన కమిటీ కార్యదర్శి కవాడి జైపాల్ రెడ్డి, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉలిపి వెంకటేష్ కురుమ , జిట్టా రామేశ్వర్ రెడ్డి, కుంట వేణు ముదిరాజ్, కుంట అజయ్ ముదిరాజ్, ఠాగూర్ విజయేందర్ సింగ్, శ్యామ్ పాల్గొన్నారు.



## ప్రజలను కాపాడండి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్

**(1వ పేజీ తరువాయి)** స్పష్టత రావాల్సింది దురుద్దేశంతో ప్రజలను తప్పుదోవ పట్టించి, అబద్ధపు పునాదులపై ఏర్పడ్డ ఈ ప్రభుత్వానికి, ఏ కాలేశ్వరం అయితే విఫల ప్రాజెక్టు అని చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిర్రో, ఇప్పుడు అదే కాలేశ్వరం ప్రాజెక్టును నమ్ముకొని కొత్త ప్రాజెక్టులు కడతా ఉంటే దానికి సమాధానం చెప్పలేక మరోసారి తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి. కాలేశ్వరం ప్రాజెక్టు పై నిజానిజాల కమిషన్ కాదు ఇది. కాంగ్రెస్ కమిషన్. ఇది రాజకీయ దురుద్దేశంతో వేసిన కమిషన్. కాలేశ్వరంపై మేము చర్చకు సిద్ధమే. కానీ మాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు ఇవ్వండి అవకాశం. మైక్ కట్ చేయకుండా ఇవ్వండి అవకాశం. ప్రజలను గాలికి వదిలేసి గాలి రాజకీయాలు చేస్తా అంటే టిఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ప్రజలకు అండగా ఉండాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంటది. ప్రభుత్వ యంత్రాంగానికి ఉన్నది. అసెంబ్లీ నడుస్తా ఉంటే అధికారులంతా అసెంబ్లీకి రావాల్సి ఉంటుంది. ఎవరినైనా స్పెషల్ ఆఫీసర్గా వేసినవా. ఎంతమంది అధికారులను నియమించినవ్. ఏమి నష్టపరిహారం పంపించినావు, ఎలాంటి పునరావాసం కల్పించడం అక్కడ. ఏమి లేదు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ముఖ్యమంత్రి, ప్రభుత్వం నడుస్తా ఉన్నదని స్పష్టమవుతా ఉంది. అటు వరదలతో రైతుల ఇబ్బందులు పడతా ఉన్నారు. యూరియా లేక రోడ్లపైనే ఉన్నారు రైతులంతా. దీనిపై సమాధానం లేదు సీఎం దగ్గర. మంత్రుల వద్ద సమాధానం లేదు. రాజకీయాలే వారికి కావాలి. ప్రజల బాగోగులు వద్ద వారికి. కాబట్టి అన్నింటినీ నిలదీయడానికి ప్రజల తరపున మేము కూడా సిద్ధంగా ఉన్నాము. మీరు ఎన్ని కుట్రలు చేసినా వాటిని పటాపంచాలు చేసే బాధ్యత ఆ టిఆర్ఎస్ పార్టీ పైన ఉన్నది. చర్చకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంది. కానీ ప్రజలు ఆపత్కర పరిస్థితిలో ఉన్న ఈ సమయంలో కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి మీరు ఆరోపణలు, పదుల సంఖ్యలో ఎంక్వైరీ కమిషన్లు వేసినరు. ఒక దానిలో కూడా పస లేదు. అన్నీ కూడా ఏ కోర్టుకు పోయినా,న్యాయస్థానాలకు పోయినా మొట్టికాయలు, చెంప దెబ్బలు పడతానే ఉన్నాయి ఈ ప్రభుత్వానికి. రాబోయే రోజుల్లో అన్ని వేదికల పైన ఈ ప్రభుత్వ తప్పులను తేడా తెల్లం చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తా ఉన్నామ్,

## తెలంగాణ క్రీడా కార్యక్రమాలు దేశానికి ఆదర్శం

**(1 వ పేజీ తరువాయి)** అదేవిధంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులను సిబ్బంది పలువురుని ఈ సందర్భంగా సన్మానించారు. వివిధ క్రీడా కార్యక్రమాల్లో స్పోర్ట్స్ అథారిటీ సమన్వయం ఆకారం అందజేసిన ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థకు హైదరాబాద్ రన్నర్స్ కు సెలబ్రేషన్ మేకర్స్ సంస్థ ప్రతినిధులను క్రీడా శాఖ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోని బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి,కోశాధికారి సతీష్ గౌడ్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు కోచులు సిబ్బంది క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

